بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 35

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

బదర్

ఖాదియాన్

The Weekly

BADAR

Qadian

TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

03 నవంబర్ 2016, 02 సఫర్ 1438 హి.ఖ, 03 నబువ్వత్ 1395, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! *(ఆమీన్)*

**ఏ వ్యక్తి అల్లాహ్‌ను విశ్వసించునో అతను తప్పనిసరిగా అల్లాహ్ విశిష్టతలను, అతని ప్రవక్తలను విశ్వసించవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా సంభాషిస్తాడు, ఆలకిస్తాడు అనే విషయాలు నిదర్శనాత్మకంగా నిరూపించనప్పుడు ఇతరులకు ఏ విధముగా అర్థమవుతుంది. కావున ఆ విషయాలను నిదర్శనాలతో నిరూపించేవారు కేవలం దైవ అవతార పురుషులు ఒక్కరే.** **(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

8వ ప్రశ్న: మన నమ్మకం ప్రకారం కేవలం నామ మాత్రపు విశ్వాసం ద్వార మనము విముక్తిని పొందలేము మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుసరణకు భిన్నమైన ఆచరణల ద్వార కూడ ఏ వ్యక్తి స్వర్గస్థుడు కాలేడు. కాని మనస్సుతృప్తి కొరకు ప్రశ్నించున దేమనగా అబ్దుల్ హకీం ఖాన్‌కు వ్రాసిన ఈ సూక్తికి భావం ఏమిటి? ఉదా॥ **ఇన్నల్లజీన ఆమను వల్లజీన హాదూ వన్నసార వస్సాబిహీన మన్ ఆమన బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి వ అమిలా స్వాలి అన్ ఫలహుం అజ్‌రుహుం ఇన్‌ద రబ్బిహిం.** అదే విధముగా మరోక సూక్తి **బలా మన్ అన్‌లమ వజ్‌హ హు లిల్లాహి వహువ మూసినున్ ఫలహు అజ్‌రుహు ఇంద రబ్బిహి.** అదే విధముగా మరోక సూక్తి **త ఆలౌ ఇలా కలిమతిన్ సవాఇన్ బైనన వ బైనకుం అల్లా న ఆబుద ఇల్లల్లాహ వలా నుష్‌రిక బిహి షైఅన్ వలా యత్తఖిజా బ ఆజునా బ ఆజన్ అర్‌బాబ్ మిన్ దూనిల్లాహి.**

సమాధానం: పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ సూక్తులను పేర్కొన్నంత మాత్రమున ప్రవక్తలను అనుసరించకున్నను స్వర్గం ప్రాప్తిస్తుందనే భావం ఎక్కడ లేదు. ఏకేశ్వరుడు, అన్యారాధకుడు కాని అల్లాహ్ పై, ప్రళయ కాలం పై విశ్వాసం ప్రకటించనంత వరకు విముక్తి లభించదు. మరియు అల్లాహ్ ప్రవక్తలపై విశ్వాసమునకు కల్గినప్పుడే అల్లాహ్‌పై మనకు గల విశ్వాసం సంపూర్ణమగును. అందుకు గల కారణం ప్రవక్తలు అల్లాహ్ యొక్క విశిష్టతలకు నిదర్శనం. ఏదేని విశిష్ట లక్షణమును సంపూర్ణముగా అల్లాహ్ ప్రదర్శించుటకు ప్రవక్తల వ్యక్తిత్వం తప్పనిసరిగా అవసరముండును. కావున అతని విశిష్ట లక్షణాల అవగాహన లేనిచో వాటి ప్రాముఖ్యత కూడ మనకు తెలియరాదు. ఉదా॥ అల్లాహ్ తాల విశిష్టతలలో ఒకటి అతడు సంభాషించడం, ఆలకించడం, గోప్య విషయాలను గూర్చిన అవగాహనను కూడ కల్గి యుండడం. కరుణించుటకు, శిక్షించుటకు శక్తిని కల్గి యుండడం. ఈ విషయాలు అతని ప్రవక్తల ద్వారా కాకుండ ఇతరుల ద్వారా తెలిసినచో మనము వీటిని ఎందుకని విశ్వసించగలము. అంతేగాకా ఈ దైవ శక్తులు ప్రదర్శనల ద్వారా బహిర్గతము కానిచో దైవ ఉనికియే సందిగ్ధములో పడుతుంది. ఆ స్థితిలో అతనిపై విశ్వాసంను కల్గియున్నామనడంలో ప్రయేజనం ఎలా చేకూరుతుంది. కావున ఏ వ్యక్తి అల్లాహ్‌ను విశ్వసించునో అతను తప్పనిసరిగా అల్లాహ్ విశిష్టతలను, అతని ప్రవక్తలను విశ్వసించవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా సంభాషిస్తాడు, ఆలకిస్తాడు అనే విషయాలు నిదర్శనాత్మకంగా నిరూపించనప్పుడు ఇతరులకు ఏ విధముగా అర్థమవుతుంది. కావున ఆ విషయాలను నిదర్శనాలతో నిరూపించేవారు కేవలం దైవ అవతార పురుషులు ఒక్కరే.

మరల గుర్తుంచుకోవలసిన విషయము ఏమిటనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో రెండు రకాల సూక్తులు గలవు. ఒకటి ఆదేశాలతో కూడినది, రెండవది వివరణలతో కూడినది. ఉదా॥ ఈ సూక్తి **ఇన్నల్లజీన యక్ ఫురూన బిల్లాహి వ రసూలిహి వ యురీదూన అన్ యుఫర్రికూ బైనల్లాహి వ రసూలిహి వయకూలూన నూమినూ బిబ ఆజిన్ వనక్‌ఫురూ బిబ ఆజిన్ వయురీదూన అన్ యత్తఖిజూ బైన జాలిక సబీలా. ఉలాయికా హుముల్ కాఫిరూన హక్కన్ వ అతద్‌నా లిల్ కాఫిరీనా అజాబన్ ముహీనా.** అనగా ఏ వ్యక్తులైతే అల్లాహ్‌ను, అతని ప్రవక్తలను విశ్వసించు విధముగా విశ్వసించకుండా మరియు అల్లాహ్ తాలా నుండి అతని ప్రవక్తల దూరం చేయదలచుకొని మేము కొందరిని విశ్వసిస్తాము, మరి కొందరిని విశ్వసించమని అనగా అల్లాహ్‌ను విశ్వసించెదము కాని అతని ప్రవక్తలను విశ్వసించమని లేదా కొంత మంది ప్రవక్తలను విశ్వసించెదము కాని మరి కొంత మందిని విశ్వసించమని ప్రకటించుచు అటు ఇటు కాని మార్గమును ఎంచుకుందురో వీరే నిశ్చయంగా అవిశ్వాసులు, ఖచ్చితముగా అవిశ్వాసులు. అల్లాహ్ తాలా అట్టి అవిశ్వాసుల కొరకు కించపర్చబడే శిక్షను నిర్ధారించెను. ఈ సూక్తి ఆదేశవంతమైన సూక్తి. దీని వివరణను మేము ఇంతకు ముందే వ్రాసినాము.

రెండవ రకమైన సూక్తులు వివరణలతో కూడినవి. వాటి భావమును కేవలం విజ్ఞానంలో పాండిత్యం సాధించిన వారికే అందజేయడం జరుగుతుంది. ఎవరి హృదయంలో దాంభికత్వపు ఆనవాళ్ళు ఉండునో వారు ఇలాంటి ఆదేశపూరిత సూక్తులను పట్టించుకోరు. కేవలం వివరణలతో కూడిన సూక్తులను మాత్రమే అనుసరించుటకు ప్రయత్నించెదరు. ఆదేశపూరిత సూక్తుల నిదర్శనమేమనగా అవి దైవం గ్రంధములో చాలా వివరముగా మరియు అధిక సంఖ్యలో ధైవగ్రంధ మంతయు నిండియుండును. వాటిని ఆచరించనిచో పరిస్థితులు తప్పక చిన్నా భిన్నమగును. ఉదా॥ ఇచట పేర్కొన బడిన దేమనగా ఎవరైతే కేవలం అల్లాహ్‌ను విశ్వసించి, అతని ప్రవక్తలను విశ్వసించరో వారు కాలక్రమేణ దైవ విశిష్టతలపై గల విశ్వాసం నుండి కూడ దూరమవుదురు. నేడు బ్రహ్మసమాజమనే ఒక నూతన సమాజం ఏర్పడినది. మేము ధైవాన్ని మాత్రమే విశ్వసించెదము, అతని అవతార పురుషులను విశ్వసించమని ప్రకటించుకొనుచున్నారు. ఫలితముగా వారు దేవుడు సంభాషించుననే విషయమును తిరస్కరించడం ప్రారంభించిరి. వాస్తవానికి ఆలకిస్తాడని విశ్వసించిన యడల సంభాషించుననే విశ్వాసంను కూడ కల్గి యుండాలి, అలా కాకుండా సంభాషించుననే విషయం నిరాధారమని నమ్మినచో, ఆలకించుననే విషయము కూడ నిరాధారమేనని నమ్మవలసి వచ్చును. ఈ విధముగా దైవ విశిష్టతలలో ఒక్కొక్క దానిపై విశ్వాసంను కోల్పోవుచు చివరికి నాస్తికుడుగా మారును. కావున దైవ విశిష్టతలు ఏ విధముగా అనాధిగా వస్తున్నాయో, ఆదే విధముగా అవి ఇక ముందు కూడ ఆదే విధముగా కొనసాగును. వాటిని ప్రదర్శించు వారు కేవలం దైవ ప్రవక్తలు మాత్రమే. దైవ విశిష్టతలను తిరస్కరించు వారు చివరికి దైవమునే తిరస్కరించెదరు.

( రూహాని ఖజాయిన్ సంపుటి 22, హఖీ ఖతుల్ వహి పుట 172-176)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

కొన్ని రోజుల క్రిందట ***అల్ ఆయాతు బాదల్ మిఅతాని*** అనే హదీసులో గల అంతరంగికం అనగా 13 వ శతాబ్దపు చివరలో మసీహ్ మౌవూద్ అవతరించును అను హదీసు భవములో కూడ నన్ను గూర్చి ఏమైన కలదా? అని నేను పరిశీలించగా నాకు ఆధ్యాత్మిక స్వప్నం ద్వారా క్రింద పేర్కోనబడిన ఈ నామము వైపు నా దృష్టిని మరల్చబడినది. చూడు 13వ శతాబ్దములో అవతరించబోయే మసీహ్ ఇతనే. ప్రారంభము నుండే మేము ఈ తేదినే నామములో అంతర్లీనం చేయడమైనది. ఆ నామము గులాం అహ్మద్ ఖాదియాన్. ఆ నామపు సంఖ్యల మెత్తం 1300. అంతేగాక ఈ ఖాదియాన్ ప్రాంతంలో నాకు తప్ప మరే వ్యక్తికి గులాం అహ్మద్ అను నామము లేదు. అంతే కాకుండ ఈ సమయంలో ఈ ప్రపంచం మెత్తంలో నా ఒక్కడికి తప్ప మరెవరికి గులాం అహ్మద్ ఖాదియాని అనే నామము లేదని నా హృదయంలో నాటబడినది. అంతేగాకా అల్లాహ్ తన అలవాటు ప్రకారం అనేక సంధర్భాలలో ఈ సేవకునిపై అధిక సంఖ్యలో రహస్యాలను, సంఖ్యా శాస్త్రములను, పదాలను బహిర్గత పరచెను. ఒకసారి నేను ఆదమ్ జన్మ సంవత్సరము గూర్చి ఆలోచించుచుండగా సూర-తుల్-అసర్ లోగల పదాల సంఖ్యను గమనించినచో అందులో నుండే జన్మ సంవత్సరము వస్తుందని నాకు సూచించడం జరిగినది.

మరొకసారి నేను నా గృహముతో అనుసంధానం చేయబడిన మస్జిద్ యొక్క తేదిని దైవ వాణి ద్వారా కనుగొన దల్చగా **ముబారకున్ వ ముబారికున్ వ కుల్లు అమ్రిన్ ముబారకిన్ యుజ్అలు ఫీహి** అని దైవవాణి అందినది. నేను ఈ సంచికలో ఏ మస్జిద్ ను గూర్చి వ్రాసినానో ఆ మస్జిద్యే ఇది. నా గృహము ఈ మస్జిద్ యెక్క తూర్పు దిశలోని జన సమూహము యొక్క చివరి మూలన మస్జిద్కు సమీపంలో, మరియు తూర్పు దిశలోనున్న మినార్ క్రింద మన మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం తెల్పినట్లుగా యున్నది.

ఇక రెండు రోజుల క్రిందటి విషయమునే చూడండి, ఒక వ్యక్తి మరణం గూర్చి సంఖ్యా శాస్త్రము ద్వారా నాకు సందేశమివ్వడం జరిగినది. దాని సారాంశము ఏమనగా **కల్బున్ యమూతు అలా కల్బిన్** అనగా అతను కుక్క, కావున కుక్క యొక్క సంఖ్యననుసరించి మరణించును. ఆ సంఖ్య 52 సంవత్సరములను సూచించుచున్నది. అనగా అతని వయస్సు 52 సంll. అతను 52 సంllల వయస్సును మించి జీవించలేడు. ఎప్పుడైతే అతను 52 సంllలకు చేరుకొనునో ఆ సంవత్సరములోనే మరణించును.

ఇప్పుడు నేను నా ప్రథమ ప్రస్థానం వైపు వచ్చెదను. మన సంఘం ఒక పవిత్రమైన సంఘం. ఈ సంఘం సమయానుకూలంగా భూమ్యాకాశముల దైవము నుండి పంపబడిన ఆ అవతార పురుషున్ని స్వీకరించినది.

వారి హృదయాలు స్వీకరించుటకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాలేదు. ఎందుకనగా వారు పుణ్యులు. అంతేగాకా దైవము కూడ వారిని ఎన్నుకొనెను. దానకర్ణుడు వారికి శక్తినిచ్చెను. ఇతరులకు ఇవ్వలేదు. మరియు వారి హృదయాలను తెరచెను. ఇతరుల హృదయాలను తెరువలేదు. కావున ఎవరైతే స్వీకరించిరో వారికి అధికముగా అనుగ్రహించును. వారి వృద్ధి జరుగును. కాని ఎవరైతే స్వీకరించ లేదో వారి నుండి వారి వద్ద క్రితం నుండి ఉన్నది కూడ తీసుకోబడును. చాలా మంది పుణ్యాత్ములు ఈ కాలంను పొందుటకు తపించిపోయిరి, అయినను వారు పొందలేక పోయిరి. కాని దురదృష్టం ఏమిటంటే ఈ కాలపు ప్రజలు ఈ సమయాన్ని పొంది కూడ స్వీకరించలేక పోయిరి. వీరి స్థితిగతులను ఏ జాతి ప్రజలతో పోల్చవలెను. వీరికి ఈ ఉదాహారణయే సరియగును. ఒక చక్రవర్తి తన వాగ్దానము ప్రకారం ఒక పట్టణానికి ఒక అధికారిని నియమించి పంపెను. తద్వారా ఎవరు విధేయులు, ఎవరు అవిధేయులో వాస్తవంగా తెలుసుకోదల్చెను. మరియు వారి మధ్యలో కొనసాగుచున్న జగడములన్నింటిని పరిష్కరించదల్చెను. అందకని ఆ అధికారి నిశ్చయంగా సమయానుకూలంగానే విచ్చేసెను. మరియు అతను తన ప్రభువు నామమున సందేశము అందించెను. అందరిని సన్మార్గం వైపు ఆహ్వానించెను, అంతేగాకా తానే న్యాయ నిర్ణేతనని ప్రకటించుకొనెను. అయినప్పటికి వారు అతను ప్రభుత్వ అధికారియేనా అని అనుమానించ సాగిరి. అప్పుడు తాను కేవలం ప్రభుత్వ అధికారులతో సాధ్యమయ్యే నిదర్శనమునే చూపించెను. అయినను వారు నమ్మలేదు, వారిని విశ్వసించలేదు. అంతేగాకా వారిని ధిక్కార భావంతో చూడసాగిరి. వారు తమను తామే ఉన్నతులమని భావించుకొనసాగిరి. అతను న్యాయ నిర్ణేతయని అంగీకరించలేక పోయిరి. పైగా వారిని పట్టుకొని కించపర్చ సాగిరి. అతని ముఖంపై ఉమ్మివేసిరి. అతనిని కొట్టుటకు పరుగెత్తిరి. అంతేగాకా వారిని దారుణంగా అవమాన పరిచిరి, అగౌరవ పరిచిరి. చాలా అసభ్యకర మాటలతో అతనిని తిరస్కరించిరి. అప్పుడు అతని కొరకు సిద్ధపరచిన తన ఆయుధాలన్నింటిని అతను తీసుకొని తన చక్రవర్తి వద్దకు తిరిగి వెళ్ళెను. కాని ఆ ప్రజలు ఎవరైతే అతనిని హింసించిరో వారు మరొక న్యాయ నిర్ణేత రాక కోసం ఎదురు చూడసాగిరి. అంతేగాక వారు అతను న్యాయ నిర్ణేత కాదని, విచ్చేయు అతను మరొకరని, అతని కోసమె మన మందరం ఎదురు చూడవలెనని మూర్ఖత్వపు ధోరణి అవలంభించి, తప్పుడు ఆలోచనలపై ఏకాభిప్రాయమయ్యిరి. అందుకని వారు ఆ రోజంత అతని కోసం ఎదురు చూడసాగిరి. ఎప్పుడు వస్తాడని నిల్చోని, నిల్చోని చూడసాగిరి. వారి చక్రవర్తి ఇచ్చిన వాగ్దానమును పదే పదే గుర్తు చేసుకోసాగిరి. ఎదురు చూస్తు చూస్తు ఉండగా చివరికి సూర్యుడు అస్తమించసాగెను కాని ఎవ్వరు రాలేక పోయిరి. చివరికి సాయంత్రపు సమయాన చాలా మంది పోలిసు సైనికులు చాలా సంకెళ్ళతో వచ్చిరి. వారు రావడంతోనే ఆ దుష్టుల పట్టణంపై విరుచుకుపడిరి. ఆ తదుపరి ఒక్కొక్కరిని పట్టుకొని సంకెళ్ళు వేసిరి, వారందరిని సర్వోన్నత న్యాయ స్థానం వైపుకు శాసన ఉల్లంఘణ, ప్రభుత్వ అధికారిని దిక్కరించిన అభియోగాల క్రింద తీసుకవెళ్ళిరి. అచట వారికి ఏ శిక్షలకైతే వారు అర్హులో ఆ శిక్షలు వారికి విధించబడెను.

కావున నేను నిజమును తెలుపుచున్నాను. ఈ పరిస్థితియే ఈ కాలపు క్రూరులకు, తిరస్కృతులకు వచ్చును. ప్రతి ఒక్కరు తమ దుర్భాషల ద్వారా, దుష్టవ్రాతల ద్వారా, దుష్ట కర్మల ద్వారా బంధింపబడుదురు. ఆలకించే వారందరు శ్రద్ధగా ఆలకించండి.

***(ఇజాలే అవ్హాం రుహాని ఖజాయిన్, సంపుటి 3, పుట 189-191)***

❁ ❁ ❁ ❁ ❁

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు)**

**26, 27, 28 డిసెంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

125 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిసెంబర్ 2016 సోమవారము, మంగళవారము, బుధవారములను సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మూమినీన్ అయ్యదహుల్లాహు తాలా బిన్స్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)*

## జుమా ప్రసంగము

నేటి నుండి మజ్లిస్ అన్సారుల్లాహ్, లజ్న ఇమా ఇల్లాహ్ ఇంగ్లాండ్ ఇజ్తిమాలు (సమావేశాలు) ప్రారంభమగుచున్నవి. అల్లాహ్ తాలాతో సంబంధము, పరస్పరం ఆప్యాయత, సోదరభావమే మన ఇజ్తిమాల నిజమైన ఉద్దేశము. మనము ఈ ఇజ్తిమాలలో ఎంతో కొంత నేర్చుకొని తమ జీవిత భాగములుగా చేసుకోవలననే ఉద్దేశముతో ఈ విద్యా కార్యక్రమాలు, పోటీలు జరుగవలెను. కొన్ని ఆటల పోటీలు కూడ జరుగును. ఎందుకనగా అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను చెల్లించుటకు ఆరోగ్యవంతమైన శరీరము కూడ అవసరముండును. లేనిచో అన్సారుల్లాహ్ వయస్సు ఆటలకు చెందినది కాదు. స్త్రీలు కూడ సాధారణంగా 22, 23 సంవత్సరాల వయస్సు తరువాత ఆటలలో ఆసక్తి కనబర్చరు.

అన్సారులు మీ ప్రతిజ్ఞలో అహ్మదియ్య ఖిలాఫత్‌తో విశ్వసనీయతతో ఉంటూ, దానిని రక్షించుటకు ప్రయత్నించెదమని కూడా ప్రతిజ్ఞ చేసినారు. కాని ఆ ప్రతిజ్ఞను ఎలా పూర్తి చేయుదురు?. అందుకు అన్సారులు ఖిలాఫత్ కార్యనిర్వహణలో, ఇతర కార్యక్రమాలలో సహాయం చేయుటకు ముందుకు వచ్చినప్పుడే ఆ ప్రతిజ్ఞ పూర్తి అగును. ఈ స్ఫూర్తి కూడ వారికి ఖలీఫా ప్రసంగములను, ఉపదేశములను శ్రద్ధగా విన్నప్పుడే లభించును.

ఒకవేళ మన జమాఅత్‌కు చెందిన మహిళలందరు లేక హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ (ర) తెల్పినట్లుగా చివరికి 50 శాతం మహిళలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తమ బాధ్యతలను నెరవేర్చినచో వారి సంతానానికి వారు పూచి అగుదురు.

"గుర్తుంచుకోవలసిన విషయమేమనగా కష్టాలు ఎదురైనప్పుడు ఆ కష్టాల కడలి నుండి సంతృప్తిని, శాంతిని కల్గించు పూత మందు అల్లాహ్‌పై నమ్మకంను కల్గియుండుట తప్ప మరొకటి లేదు".

కొన్ని వారాల క్రితమే మన ప్రియమైన విద్యార్థి ఒక దుర్ఘటనలో మరణించెను. ఆ విషయమును మరచిపోక ముందే జామియా అహ్మదియ్య ఇంగ్లాండ్‌కు చెందిన మరో విద్యార్థి, నవ యువకుడు జామియా విద్యను సుమారుగా పూర్తిచేసుకొని కొద్దిగా అనారోగ్యమునకు గురి అయ్యి చివరికి పరమపదించెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అల్లాహ్ తాలా తన ప్రియమైన వారి ఆస్థానములో వారికి కూడ స్థానమును కల్పించును గాకా!, ఇంత నిశితంగా తమ జీవిత లక్ష్యమును గుర్తించిన వేలాది సమర్పితులను అందించుగాకా!. వీరి తల్లిదండ్రులకు, సోదర సోదరీమణులకు సహనము, ఓర్పును చేకూర్చును గాకా!. (ఆమీన్).

### సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 30 సెప్టెంబర్ 2016 ( 30 తభూక్ 1395 హి.ష) తేదీన లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేటి నుండి మజ్లిస్ అన్సారుల్లాహ్, లజ్న ఇమా ఇల్లాహ్ ఇంగ్లాండ్ ఇజ్తిమాలు (సమావేశాలు) ప్రారంభమగుచున్నవి. అల్లాహ్ తాలాతో సంబంధము, పరస్పరం ఆప్యాయత, సోదరభావమే మన ఇజ్తిమాల నిజమైన ఉద్దేశము. మనము ఈ ఇజ్తిమాలలో ఎంతో కొంత నేర్చుకొని తమ జీవిత భాగములుగా చేసుకోవలననే ఉద్దేశముతో ఈ విద్యా కార్యక్రమాలు, పోటీలు జరుగవలెను. కొన్ని ఆటల పోటీలు కూడ జరుగును. ఎందుకనగా అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను చెల్లించుటకు ఆరోగ్యవంతమైన శరీరము కూడ అవసరముండును. లేనిచో అన్సారుల్లాహ్ వయస్సు ఆటలకు చెందినది కాదు. స్త్రీలు కూడ సాధారణంగా 22, 23 సంవత్సరాల వయస్సు తరువాత ఆటలలో ఆసక్తి కనబర్చరు. తమ శరీర ఆరోగ్యము వైపు కూడ శ్రద్ధ యుండాలనేదే ఈ ఆటల పోటీల ఉద్దేశము. పోటీలలో పాల్గొనేవారే కాక ఇతరులు కూడ కనీస విహారము లేదా కొద్ది పాటి వ్యాయమంతో తమ శరీరములను చురుకుగా ఉంచుకొనుము. మన ధార్మిక, విద్యా సామర్థ్యములను మెరుగు పరచుకునే వైపు దృష్టి యుండాలనేదే ఈ ఇజ్తిమాల ఉద్దేశము.

అన్సారులను ఉద్దేశించి కొన్ని విషయాలను ఉపదేశించమని అన్సారుల్లాహ్ అధ్యక్షుల వారు నన్ను కోరిరి. అన్సారుల్లాహ్ వయస్సులో మానవుని ఆలోచనలు పరిపక్వత చెందును. కనుక వారికి స్వయంగా తమ బాధ్యతల వైపు శ్రద్ధ ఉండవలెను. అంతేగాకా వాటిని ఆచరించుటకు కూడ తమ వంతుగా ప్రయత్నించవలెను. పరిపక్వత చెందిన వయస్సు కారణంగా, ఈ వయస్సు వారి సంఘమునకు అన్సారుల్లాహ్ అని నామకరణం చేయడం వలన 40 సంవత్సరాలు పైబడిన ప్రతి వ్యక్తి, అన్సారుల్లాహ్ సభ్యులు తమ బాధ్యతలను ఎంతో ఉత్తమముగా నెరవేర్చుకొనుట వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుకోవాలి. ఒక నాసిర్ నెరవేర్చవలసిన బాధ్యతలు ఏమిటి?. అందుకు సంక్షిప్త సమాధానం అన్సారుల్లాహ్ ప్రతిజ్ఞలోనే పేర్కొనబడి యున్నది.

మొదటి విషయం: అన్సారుల్లాహ్ సభ్యత్వం తీసుకున్న ప్రతి వ్యక్తి ఇస్లాం దృఢత్వము, అహ్మదియ్యత్ పై మనస్ఫూర్తిగా నిలుచుటకు ప్రయత్నించవలెను. ఇస్లాం దృఢత్వం కేవలం తమ విజ్ఞానం, శక్తి వలన సాధ్యం కాదు. ఇస్లాం అల్లాహ్ తాలా అవతరింపజేసిన ధర్మము. విజ్ఞాన పరంగా సంపూర్ణమైన, నిస్సందేహమైన ధర్మము. ఈ ధర్మపు దృఢత్వము కొరకు మానవుడు తన వంతుగా కృషి చేయవలసిన అవసరమేమియు లేదు. కాని తమను తాము ఆ ధృఢత్వపు ధర్మముతో అనుసంధానం చేసుకోవడం తప్పనిసరి. తద్వారా మనము ఆ సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మముతో పటిష్ట అనుబంధమును కల్గి యుండవచ్చును. కాని అల్లాహ్ తాలా తో అనుబంధము లేనిదే మనలో ఈ పటిష్టత ఏర్పడదు. ఇందు కొరకు ప్రతి అహ్మదీయుడు ప్రయత్నించవలెను. మరియు అన్సారులు తమ ప్రామాణికమును వృద్ధి చేసుకోవలెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తో పటిష్ట అనుబంధము ఏర్పడనంత వరకు మనకు అల్లాహ్ తాలాతో పటిష్ట అనుబంధము ఏర్పడదు. అందుకోసం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఎల్లప్పుడు దురూద్, సలాములు పంపమని అల్లాహ్ తాలా ఆదేశించడమైనది. కావున ఈ ఆదేశము వైపు మనము ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. మరల హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో చేసిన ప్రతిజ్ఞను కూడ నెరవేర్చవలెను. మనము ఈ ప్రతిజ్ఞను నెరవేర్చినప్పుడే మనము స్వచ్ఛమైన మనసుతో అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారమగుదుము. నేడు ఇస్లాం ప్రచారమును నలుమూలల పరిపూర్ణముగా వ్యాపింపజేయుటకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను అవతరింపజేసినాడు. కావున మనము ఇస్లాం వ్యాప్తి కొరకు మరియు ఇస్లాం ప్రచారం కొరకు పూర్తి శక్తులతో పాల్గొంటు మనము నిజముగా అల్లాహ్ సేవకులమని నిరూపించుకున్నప్పుడే మనము అహ్మదియ్యత్‌పై స్థిరము ఉన్నట్లుగా భావించబడును. కావున మనపై ఇదొక కర్తవ్యము.

అంతేగాకా మీరు అనగా అన్సారులు మీ ప్రతిజ్ఞలో అహ్మదియ్య ఖిలాఫత్‌తో విశ్వసనీయతతో ఉంటూ, దానిని రక్షించుటకు ప్రయత్నించెదమని కూడా ప్రతిజ్ఞ చేసినారు. కాని ఆ ప్రతిజ్ఞను ఎలా పూర్తి చేయుదురు?. అందుకు అన్సారులు ఖిలాఫత్ కార్యనిర్వహణలో, ఇతర కార్యక్రమాలలో సహాయం చేయుటకు ముందుకు వచ్చినప్పుడే ఆ ప్రతిజ్ఞ పూర్తి అగును. ఈ స్ఫూర్తి కూడ వారికి ఖలీఫా ప్రసంగములను, ఉపదేశములను శ్రద్ధగా విన్నప్పుడే లభించును. కావున నేడు మనము ఖలీఫా గారి ప్రసంగాలను వినుటకు అల్లాహ్ తాలా మనకు ఎం.టి.ఏ లాంటి బృహత్తర అనుగ్రహంను అందించినాడు. ఈ ఎం.టి.ఏ ద్వారా ఎంతో దూరములో ఉన్న వారు కూడ

ఖలీఫా గారి ప్రసంగాలను, ఉపన్యాసాలను వినవచ్చును. కావున అన్సారులు తమను తాము ఎం.టి.ఏ వైపునకు మరలించు కోవడం చాలా అవసరం. అంతేగాకా తమ సంతానాన్ని కూడ ఖిలాఫత్ తో అనుసంధానం చేయుదుమని కూడ అన్సారులు ప్రతిజ్ఞ చేసినారు. తమ ప్రతిజ్ఞాను సారం తమ సంతానమునకు ఇతర శిక్షణలతో పాటు ఎం.టి.ఏ తో అనుసంధానం చేయవలసిన బాధ్యత కూడ అన్సారులదే. తద్వారా రాబోవు తరాల వారిలో కూడ వినయ, విధేయతల పరంపర కొనసాగుచుండును, స్థిరముగా ఉండును. ఫలితముగా ఇస్లాం సేవ మరియు ఇస్లాం ప్రసార కార్యక్రమాలు ఎల్లప్పుడూ కొనసాగుచుండును. ఎందుకనగా ఇస్లాం ప్రచార కార్యము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారు తెల్పిన విధముగానే ద్వితియ శక్తిగా పేరు గాంచిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారనే పూర్తి గావలసి యున్నది. అందుకై అన్ని రకాల త్యాగాల కొరకు సిద్దముగా ఉండవలెను. అన్ని రకాల త్యాగాలకు సిద్దముగా ఉన్నామని మీరే ప్రతిజ్ఞ చేసినారు. కావున ఆ ప్రతిజ్ఞను దృష్టి యందుంచుకొనుము. అల్లాహ్ తాలా అందరికి తమ ప్రతిజ్ఞనలను నెరవేర్చు అవకాశం కల్పించును గాకా!. (ఆమీన్)

అదే విధముగా నేను తెల్పినట్లు లజ్న ఇమాఇల్లాహ్ వార్షిక ఇజ్తిమా కూడ గలదు. లజ్న ఇమాఇల్లాహ్ వారు కూడ తాము చేసే ప్రతిజ్ఞలను ఎల్లప్పుడు తమ ముందు ఉంచుకోవాలి. అల్లాహ్ తాలా కృపానుసారం లజ్న ఇమాఇల్లాహ్‌లోని అధికులు ధర్మమును అనుసరిస్తున్నారు. మాషా అల్లాహ్. విశ్వాస పరంగా కూడ అందరు దృఢముగానే యున్నారు. కాని ప్రతి అహ్మదీ స్త్రీ తన ఆచరణ స్థితిగతులను అల్లాహ్ తాలా, అతని ప్రవక్త ఆదేశించిన ప్రమాణికమునకు అనుగుణమైన స్థాయికి చేర్చుకోవలెను.

నేను ముందుగా తెల్పినట్లు, మేము మా ధర్మము కొరకు అన్ని రకాల త్యాగాలు చేయుటకు సిద్ధముగా యున్నామనే ఒక ప్రతిజ్ఞ లజ్న ఇమాఇల్లాహ్‌కు కూడ గలదు. ఆ ప్రతిజ్ఞను వారు తమ కార్యక్రమాలలో, సమావేశాలలో పఠించెదరు. ఈ సంధర్భములో ధర్మము కోరు ప్రథమ త్యాగము ఏమిటనగా మీ ప్రపంచ కోరికలను అన్నింటిని వీడి తమ ఆచరణ స్థితి గతులను ధర్మ బోధనలకు అనుగుణంగా మార్చుకోవలెను. ఒక అహ్మది మహిళలో నిజాయితి ఉన్నత స్థాయిలో ఉండవలెను. ఆ తరువాత మహిళల గూర్చి గల ధార్మిక ఆదేశాలను తూచ తప్పక పాటించుటకు ప్రయత్నించుము. మహిళలు తమ పవిత్రతను, శీలమును కాపాడుకొనుటకు ఉత్తమ మార్గము అల్లాహ్ నిర్ధేశించిన పరదా విధానం. ఈ విధానమును అనుసరించుటలో ఏ మహిళ అయిన బలహీనంగా ఉన్నచో వారు తమ ప్రతిజ్ఞను తెలిసి కూడ నెరవేర్చని వారగుదురు. ముఖ్యముగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా సమాజపు భయము, ప్రాపంచిక కోరికలు ఒక అహ్మదిని తమ ధార్మిక బోధనల నుండి దూరం చేయునవిగా ఉండకూడదు. అహ్మదీ మహిళలు కేవలం అల్లాహ్ తాలా ఆదేశించిన ధార్మిక బోధనలకు అనుగుణంగా తమ జీవితమును కొనసాగించుటకు ప్రయత్నించవలెను.

మరల వారి ప్రతిజ్ఞలో నిజాయితిపై నిలుచుదమనే ఒక ఆంశం కూడ గలదు. కావున మీలో ప్రతి ఒక్కరు నిజాయితిపై నిలుచుటలో మన ప్రమాణికము ఏ స్థాయిలో ఉన్నదో గమనించుకోవలెను. ఆదే విధముగా పిల్లల శిక్షణను గూర్చిన అంశం కూడ గలదు. కావున వారు ధార్మిక బోధనలకు అనుగుణంగా నడుచుకొ నుచున్నారా? లేదా? అనే ఆ అంశంను పరిశీలిస్తూ పూర్తి శ్రద్ధతో శిక్షణను ఇచ్చుటకు ప్రయత్నించవలెను. పిల్లలకు తల్లి ఒడియే మొదటి బడి అగును. కావున తల్లులు వారి పిల్లల శిక్షణలో ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను.

ఒకవేళ మన జమాఅత్‌కు చెందిన మహిళలందరు లేక హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) తెల్పినట్లుగా చివరికి 50 శాతం మహిళలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తమ బాధ్యతలను నెరవేర్చినచో వారి సంతానానికి వారు పూచి అగుదురు.

(సేకరణ: అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 296)

వారు తమ సంతాన ధర్మమును కాపాడిన వారగుదురు. వారి దైవంతో వారిని అనుసంధానం చేసిన వారగుదురు. అంతేగాకుండా తమ సంతానంలో ధార్మికం పట్ల, దేశం పట్ల, త్యాగస్ఫూర్తిని నింపుట కూడ తల్లుల బాధ్యతయే. ఈ ప్రతిజ్ఞ కూడ మీ వాగ్దానంలో గలదు. చట్టానికి అనుగుణంగా జీవితమును కొనసాగించుటకు వారి మదిని పూర్తి స్థాయిలో తయారు చేయుట కూడ తల్లుల కర్తవ్యమే. మంచి, చెడుల అవగాహన కల్పించుట కూడ తల్లుల బాధ్యతయే. దేశ అభివృద్ధి కొరకు పాటుపడునట్లు చేయుట కూడ తల్లుల బాధ్యతయే. ఖిలాఫత్ వ్యవస్థతో పిల్లలను అనుసంధానం చేయుట మరియు అందుకు ప్రయత్నించుట తండ్రులతో పాటు తల్లుల బాధ్యత కూడ. ఈ ప్రత్యేక బాధ్యతలను ప్రతి తల్లి నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా వారందరికి అవకాశం కల్పించును గాకా!. (ఆమీన్)

అదే విధముగా నాసిరాతుల్ అహ్మదియ్యుల ఇజ్తిమా కూడ లజ్న ఇజ్తిమాతోనే ప్రారంభమగుచున్నది. నాసిరతుల్ కూడ ప్రతిజ్ఞ చేస్తుంటారు. వారు వారి ప్రతిజ్ఞలను నెరవేర్చి చూపాలి. 14, 15 సంవత్సారాల వయస్సు అవగాహనను కల్గినదై యుండును. మంచి చెడులను అర్థం చేసుకొనే వయస్సు. నాసిరాతుల్ అహ్మదియ్య వారి వయస్సు ఈ స్థాయిలో పూర్తి అవుతుంది. అంతేగాకా ఈ వయస్సులోనే వారికి అధిక కోరికలు ఉండును. ఒకవేళ ప్రపంచము వైపు దృష్టి యున్నచో ప్రాపంచిక కోరికలన్నియు ధార్మిక కోరికలపై ఆధిక్యతను వహించును. కావున ప్రతి అహ్మది బాలిక ఈ వయస్సులో చాలా జాగ్రతగా ఉండవలెను. తన ప్రతిజ్ఞను పదే పదే గుర్తు చేసుకొనుటకు ప్రయత్నించాలి. ఫలితముగా వృధా గావింపబడే ప్రాపంచిక కోరికలను అనుసరించకుండా ఒక ఉన్నత లక్ష్య సాధన కొరకు ప్రయత్నించిన వారగుదురు. ఆ ఉన్నత లక్ష్య సాధన వారి ప్రతిజ్ఞలో ఈ విధముగా గలదు. ధర్మము, జాతి,దేశ సేవకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుట, నిజాయితిని అమలు పర్చుట, ఖిలాఫతే అహ్మదియ్య కొరకు అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉండుట. ఒకవేళ మన బాలికలు ఈ ప్రతిజ్ఞను తమ జీవిత భాగముగా మలుచుకున్నచో తమ జీవితాలను చక్కదిద్దుకోవడమే గాకుండా , తమ సంతాన జీవితమును కూడ చక్కదిద్దిన వారగుదురు. అల్లాహ్ తాలా వారికి కూడ అవకాశం కల్పించును గాకా!. (ఆమీన్) .

ఇజ్తిమా విషయాలను గూర్చిన అనంతరం గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన ఒక ప్రియమైన చిరంజీవి సద్గుణములను నేను ఇప్పుడు ప్రస్తావించెదను. కొన్ని వారాల క్రితమే మన ప్రియమైన విద్యార్థి ఒక దుర్ఘటణలో మరణించెను. ఆ విషయమును మరచిపోక ముందే జామియా అహ్మదియ్య ఇంగ్లాండ్‌కు చెందిన మరో విద్యార్థి, నవ యువకుడు జామియా విద్యను సుమారుగా పూర్తిచేసుకొని కొద్దిగా అనారోగ్యమునకు గురి అయ్యి చివరికి పరమపదించెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

నేను ప్రస్తావించ దల్చిన ఆ చిరంజీవి పేరు మజ్‌హర్ హసన్. అనారోగ్య కారణం వలన చివరి తరగతి పరీక్షలు రాయలేక పోయాడు. అయిన కూడ ఆ చిరంజీవి గడిపిన జీవన విధానాన్ని చూసినచో అతడు ఒక మురబ్బి మరియు ముభల్లిఘ్ అని చెప్పవచ్చును. పరిక్షలలో ఉత్తీర్ణత సాధించుట, సాధించకపోవుట మరో విషయము. ఏ విధముగా ధార్మిక సేవ చేయాలి, ఏ విధముగా తన గుణగణాలను, స్థితిగతులను అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా మలచుకొని తన జీవితమును చక్కదిద్దుకోవాలి అనే ఉత్తేజములను అల్లాహ్ తాలా ఆ యువకుని నరనరాలలో కల్పించాడు. ఈ ప్రపంచమునకు వచ్చిన ప్రతి జీవి ఒక రోజు తప్పకుండా ఈ ప్రపంచమును వీడవలసి ఉంటుంది. కాని ఎవరైతే తన జీవితమును అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా మలచుకొనుటకు ప్రయత్నించెదరో వారే ధన్యులు. వారే సఫలీకృతులు.

ఈ ప్రియ విద్యార్థి విశిష్టతలను చర్చిస్తూ జామియా అహ్మదియ్య విద్యార్ధులు, అతని మిత్రులు, ఉపాధ్యాయులు, నాకు లేఖలు వ్రాసిరి. ఎవరైన మరణించినచో కేవలం ఆచారం కొరకే వారి గుణగణాలను ప్రస్తావించడం లేదు. నేను కూడ స్వయంగా వారి జీవన విధానంలో గల స్వచ్ఛతను, విధేయతను గూర్చి పరిశీలిస్తుంటాను. అల్లాహ్ తాలా వారికి ఉన్నత స్థాయిని కల్పించును గాకా!. ఈ ప్రియమైన బాలుడు తన తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు. ఈ చిరంజీవుని తల్లిదండ్రులు, ఇద్దరు సోదరీమణులు ప్రత్యేకించి వారి తల్లి అల్లాహ్ తాలా ప్రీతినే తమ ప్రీతిగా భావిస్తు ఎంత సహనంను, ఓర్పును ప్రదర్శించారు. అల్లాహ్ తాలా వారికి కూడ ప్రతిఫలమును అందించును గాకా!, వారికి సహనంను పటిష్టము చేయును గాకా!. వారందరికి తన సన్నిది నుండి సహన శీలతను, సంతృప్తిని చేకూర్చును గాకా!. (ఆమీన్).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు ప్రస్తావించిరి.

"గుర్తుంచుకోవలసిన విషయమేమనగా కష్టాలు ఎదురైనప్పుడు ఆ కష్టాల కడలి నుండి సంతృప్తిని, శాంతిని కల్గించు పూత మందు అల్లాహ్‌పై నమ్మకంను కల్గియుండుట తప్ప మరొకటి లేదు".

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 45)

అందుకే కేవలం అల్లాహ్ తాలాపైనే ఎల్లప్పుడు నమ్మకంను కల్గి యుండవలెను. ఈ ప్రియమైన చిరంజీవి కూడ సహనం, ఓర్పును వహించమని తమ వారిని ఓదార్చు ఈ లోకం నుండి వెళ్ళెను. బాధ, దు:ఖం తప్పక కల్గును. ఇది సృష్టి ధర్మము. తల్లి దండ్రులకు, సోదర సోదరిమణులకు అధికంగా ఉ ంటుంది. కాని ఆ బాధను, దు:ఖంను మనము దుఆలుగా మార్చినచో క్రీ॥శే॥ వారికి స్వర్గప్రాప్తి, తమకు సహన శీలత, సంతృప్తికి కారణమగును. అల్లాహ్ తాలా వారి సమీపులకు ఈ అవకాశంను కల్గించును గాకా!. వారి కొన్ని సుగుణాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

ఈ యువకునికి క్యాన్సర్ జబ్బు వచ్చినది. అల్లాహ్ తాలా కృపానుసారం వైద్యం వలన వారికి పూర్తి స్వస్థత చేకూరినది. కాని ఆ తరువాత

ఆ యువకుని చాతిలో ఏదో అంటువ్యాది సోకిన విషయంను డాక్టర్లు గుర్తించలేక పోయారు. అందువలన వారు పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. చిరంజీవుని ముత్తాత హజ్రత్ మేస్త్రి నిజామొద్దిన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుడు. అంతేగాకా వారి తాత గార్లు ఒకరు వారి తండ్రికి తండ్రి, మరొకరు వారి తల్లికి తండ్రి ఇరువురు ఖాదియాన్ పట్టణపు దర్వేషులు (రక్షణ సేవకులు). నేను ముందుగా తెల్పినట్లు ఈ చిరంజీవి జామియా అహ్మదియ్య విద్యార్థి మరియు వసియ్యత్ వ్యవస్థలో భాగస్వామి.

ఈ చిరంజీవున్ని గూర్చి నేను సంక్షిప్తంగా వివరించెదను. ఉద్వేగ భరితముగా ఉన్నందున నేను క్లుప్తంగా వివరించలేక పోవుచున్నాను. వారి తల్లి గారు ఇట్లు వ్రాసిరి: నాకు సలహాలు ఇచ్చువాడు, గోప్యతను పాటించువాడు, ఒక ఉపాధ్యాడిగా నాకు శిక్షణ ఇచ్చువాడు. మా ఇరువురి మధ్య తల్లి కుమారుల బంధమే గాకుండా ఒక అందమైన అవగాహన ఉండేది. నేను నా కుమారుడిని క్షుణ్ణంగా అర్థం చేసుకోగలిగాను, నా కుమారుడు కూడ నన్ను అంతే విధిగా అర్థము చేసుకున్నాడు. అంతేగాకుండా తన తల్లి ఏ విషయాల వలన సంతోషంను వ్యక్తపర్చుతుంది, ఏ విషయాల వలన అసంతృప్తికి గురి అవుతుందో నా కుమారుడు గ్రహించాడు. నా కుమారుడు నాతో అధికంగా ఖిలాఫత్‌ను గూర్చి, వర్తమాన ఖలీఫాను గూర్చి, జమాఅత్ వ్యవస్థను గూర్చి, అన్నింటిని మించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి, వారి అనుచరులను గూర్చి, వారి ప్రియ శిష్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి చర్చించేవాడు. ఈ విషయాలను చర్చించుటకే నా కుమారుడు ఇష్ట పడేవాడు. ఒకవేళ ప్రాపంచిక విషయాలు మధ్యలో వచ్చినచో వాటిని వీడుము, వాటితో మనకు ఏం ప్రయోజనమని అనేవాడు. ఈ సంవత్సరము జల్సాలో పాల్గొనలనే కుతుహలము అతనికి ఉండేది. కాని అది సాధ్యము కాదని గ్రహించి ఎం.టి.ఏ ద్వారనే వినాలని నిశ్చయించుకొని నేను సర్దుకుంటాను మీరందరు జల్సాకు వెళ్లండని మా కుటుంబ సభ్యులదరిని జల్సాకు పంపెను. ఈ విధముగా అనారోగ్యమునకు గురి అయిన కూడ వారి కుటుంబ సభ్యులను నేను సర్దుకుంటాను మీరు జల్సాకు వెళ్ళిరండని పంపెను. తన పనులను తానే చేసుకునే వారు. అనారోగ్యము వలన అతనిలో చాలా సున్నితము, మృదు స్వభావం రెట్టింపయ్యెను. ఏనాడు కూడ అతనిలో కోపంను గాని హేవగించుకోవడంను గాని మేము చూడలేదు. నేను ముందుగా తెల్పినట్లు అతనికి రక్త క్యాన్సర్. ప్రారంభ దశలో స్వస్థత కల్గినప్పటికి బలహీనత అధికమయ్యెను. ఆ స్థితిలో కూడ స్కాట్ లాండ్ అమీర్ గారితో మీరు నాకు జమాఅత్ పనులు చేయి అవకాశమును కల్పించమని వేడుకొనిరి. ఆ తరువాత వారు న్యూస్ లెటర్ సిద్దము చేయు కార్యములో నిమగ్నమైనారు. ఆ తరువాత కూడ వారితో సంప్రదింపులు కొనసాగిస్తూనే వచ్చారు. వారు ఏ విధముగా పని చేయాలో నేర్పేవారు.

అదే విధముగా స్కాట్‌లాండ్‌లో లజ్న మరియు నాసరాతుల్ అహ్మదీయుల వార్షిక సమావేశము నిర్వహించినప్పుడు జ్ఞాపికలకు వీరే రూపకల్పన చేసినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను క్రమం తప్పకుండా చదువేవారు. సెప్టెంబర్ 12 న రెండవ సారి వ్యాధి సోకినప్పుడు మీరు నా వద్ద కూర్చొని అల్లాహ్ తాలా అనుగ్రహములను తమ వ్రేళ్ళతో లెక్కింపుమని అన్నట్లు వారి తల్లి గారు తెల్పిరి. అందుకు వారి తల్లి గారు నేను లెక్కించలేనన్ని అల్లాహ్ అనుగ్రహములు గలవని సమాధానం ఇచ్చిరి. అందుకు మజర్ నేను కూడ మీకు ఈ విషయమునే తెల్ప దలచితిని. అతని ఉపకారములను మీరు ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. అన్ని వేళలలో అల్లాహ్ పట్ల కృతజ్ఞతను కల్గియుండుము. ఈ విషయమును మజర్ ఎందుకు అన్నాడో నాకు ఆ సమయంలో అర్థం కాలేదు. కాని అతడు మమ్ములను మానసికంగా ముందు నుండే సిద్దము చేస్తున్నాడని నేడు మాకు అర్థమైనదని వారి తల్లి గారు తెల్పిరి.

వారు మరల ఇట్లనిరి, తబ్‌షీర్ అతిథులు స్కాట్‌లాండ్‌కు వచ్చినప్పుడు వారి బృంధమునకు చివరి ఇంచార్జ్ రాజా బుర్‌హాన్ గారే యుండిరి. వారు మజర్‌ను పరామర్శించుటకు వచ్చి మజర్ ఆరోగ్యం కుదుట పడినదని చాలా ఆనందించెను. మజర్‌కు జమాఅత్ సేవ చేయాలనే ఒక తపన గలదు. ఎప్పుడు ఏదో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుడుతు ఇకపై నేను ఈ విధముగా పని చేస్తాను, ఆ విధముగా పని చేస్తానని, మురబ్బి అయినచో ఈ విధముగా పని చేయుదునని తెలుపేవాడు.

2015 అక్టోబర్‌లో అతనికి క్యాన్సర్ అని తేలినప్పుడు అమ్మకు చాలా జాగ్రత ఈ విషయమును తెల్పుము, అమ్మ కన్నీరు పెట్టడం నేను చూడలేనని తన సోదరికి నచ్చజెప్పెను.

ఆస్పత్రిలో నమాజ్ సల్పేవాడు. పవిత్ర ఖుర్ఆన్ పారాయణం చేసేవాడు. ఎం.టి.ఏ ద్వారా జుమా ప్రసంగాలు వినేవాడు. ప్రత్యక్ష కార్యక్రమాలను, ఉర్దు పద్యాలు (నజములను) వినేవాడు. చిత్రములను చూసేవాడు. తోటి విద్యార్థులతో, ఉపధ్యాయులతో సంభాషణలు కూడ జరుగేవి. డాక్టర్స్ మరియు నర్స్‌తో జమాఅత్ గూర్చి చర్చించేవాడు. చివరి వరకు కూర్చొని వైద్యం చేయించుకున్నాడు. శాంతి సమావేశాల ఆధారంగా, బహిరంగ సభల ఆధారంగా, జమాఅత్ చేస్తున్న వివిధ కార్యక్రమాల ఆధారంగా డాక్టర్స్‌కు ప్రచారం చేసేవాడు. జల్సా తరువాత ఇంగ్లాండ్‌కు చెందిన జామియా విద్యార్థులతో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ క్రమంలో వీరి తోటి విద్యార్థులతో సమావేశం కాగా నేను సమావేశంనకు హజర్ కాలేక పోవుచున్నందున సమావేశంలో హుజూర్ గారు సూచించిన ప్రతి విషయమును నేను నా జీవితంలో అనుసరించుటకు వ్రాత పూర్వకంగా నాకు కూడ అందజేయగలరని తన మిత్రులకు మజ్‌హర్ సందేశం పంపినాడు. అతనికి ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం ఉండేది. చిరంజీవి రజా సలీం మరణ వార్త వినగానే చాలా బాధతో రోదించ సాగెను. ఆ రోదన చూసి నాకు మొదట భయం వేసినది. ఆ తరువాత రజా సలీం ఆకస్మిక మరణం పట్ల వారి తల్లిదండ్రులకు, ఖలీఫా గారికి బాధ కల్గి ఉంటుందని ఆవేధన కూడ చెందినాడు.

మరల మజ్‌హర్ తల్లి గారిట్లు తెల్పిరి: మేము అల్లాహ్ ప్రీతికే పాత్రులము. అల్లాహ్ తన వాగ్దానముల ను తానే నెరవేర్చును. దుఆ చేయడం మా కర్తవ్యం. ఆ దుఆలను ఆమోదించడం, తిరస్కరించడం కూడ అల్లాహ్ అభీష్టమే. మరల వారిట్లనిరి, మజ్‌హర్ మమ్ములను వీడుతూ కూడ మా సంస్కరణకు మార్గం సుమగం చేసెను. సెప్టెంబర్ 13 బక్రీద్ పర్వదినము నాడు ఉదయం మజ్‌హర్‌కు దగ్గు ప్రారంభమైనది. అందుకు అతడు నన్ను డికాషన్ చేయమని కోరుచు గదిలోకి వెళ్లి పడుకొనెను. డికాషన్ తీసుకొని అతని వద్దకు చేరుకోగా అతనికి తీవ్రమైన జ్వరం ఉండెను. వెంటనే అంబులెన్స్ ద్వారా హాస్పెటల్ కు తరలిస్తుండగా మీరు నాతో హాస్పెటల్‌కు రావలసిన అవసరం ఏమియు లేదు. ఈ రోజు పర్వదినము కావున మీరందరు నమాజ్‌కు వెళ్లండని సూచించెను. అవసరమున్నచో నేను ఫోన్ ద్వారా మిమ్ములను పిలిపించు కొంటాను, అంతేగాకా నేను కూడ హాస్పెటల్‌లో పర్వదిన ప్రసంగమును నా ఫోన్ ద్వారా వింటానని తెలుపెను. ఈ విధముగా అనారోగ్య స్థితిలో కూడ అతను ఈ విషయాలను గుర్తించుకోవడం జరిగినది.

ఆ మరుసటి ఉదయమే అతను పరమపదించెను. మజ్‌హర్ స్వరం ఎంతో మధురమైనది. తన ఫోన్ లో అతను నమాజ్ ఫజర్ లేదా నమాజ్ తహజ్జుద్ కోసం తానిచ్చిన అజాన్‌ను అలారంగా ఏర్పాటు చేసుకున్నాడు. మరల వారి సోదరిట్లనరి, ఉదయం వేళ మజ్‌హర్ ప్రాణం వీడుచున్నప్పుడు అతని చివరి క్షణంలో అతని స్వరంతో కూడిన అజాన్ తన ఫోన్‌లో అలారంగా మ్రోగడం ప్రారంభించినది. ఈ ప్రక్రియ అచట ఉన్న వారందరిని మరింత ఉద్వేగమునకు గురి చేసినది. మొత్తానికి అల్లాహ్ ప్రీతికి అనుగుణంగానే జరిగినది.

అనేక విషయాలను వారి తల్లి గారు వ్రాసి పంపిరి. అతనికి క్యాన్సర్ వ్యాధి గూర్చి తెలువగానే తన సోదరితో అమ్మ కన్నీరు కార్చడంను నేను చూడలేను, కావున ఈ విషయాన్ని నీవు చాలా జాగ్రత అమ్మకు చెప్పమని తెలుపెను. అంతేగాకా అతనికి బోన్ మారో వ్యాది సోకడం వలన అల్లాహ్ తాలా కృపానుసారం వారి సోదరి కణాలే కలసిపోయాయి, తద్వారా వారికి తన సోదరి ఆ కణాలు ఇవ్వడం వలన వారు స్వస్థత చెందిరి. ముందు డాక్టర్స్ కూడ ఇరువురి కణాలలో పోలికలు లేవని నిర్ధారించారు. కాని ఆ తరువాత వారివురి కణాలు కలిసిపోయాయి. ఏది ఏమైనప్పటికి చివరికి అల్లాహ్ అభీష్టము మేరకే జరిగినది. కేమోథేరపి సమయంలో కూడ వైద్యులకు ప్రచారం చేసెను. అల్లాహ్‌పై ఎంతో నమ్మకం ఉండెను. ఏ విషయములో ఎలాంటి బాధ లేకుండెను. నన్ను అల్లాహ్ తాలా ఏనాడు వృధా చేయడని అనుక్షణం తెలుపేవాడు. ప్రస్తుతం అల్లాహ్ తాలా ఈ ప్రపంచము నుండి వారిని తీసుక వెళ్ళినందున పరలోకములోనైన అల్లాహ్ తాలా వారి కోరికలు నెరవేర్చునని ఆశించుదాము.

డా।। హాఫీజ్ గారిట్లు తెల్పిరి: మజ్‌హర్‌కు క్యాన్సర్ డయాగ్నోజ్ జరిగిన తరువాత పరామర్శించుటకు నేను గ్లాస్కో వెళ్లినప్పుడు అతనిలో చాలా నమ్మకంను చూసినాను. అల్లాహ్ తాలా ఉపకారములను సదా గుర్తుంచుకోవలెనని తరుచుగా చెప్పేవాడని వారి తల్లి గారు తెల్పిరి. గ్లాస్కో నుండి గౌ।। బెనజీర్ అబ్దుర్ రఫి గారు ఇట్లు తెల్పిరి. నేను శ్రీలంకకు చెందిన మహిళను, మజ్‌హర్ తల్లి గారు మరియు వారి సోదరిమణులతో మాకు ఒక అనుబంధము గలదు. క్యాన్సర్ డయాగ్నోజ్ తరువాత వారి కుటుంబంతో మా అనుబంధము మిక్కిలి అధికమైనది. అతనిని పరామర్శించుటకు నేను హాస్పెటల్‌కు వెళ్ళినప్పుడు చాలా సున్నితంగా తన వ్యాది గూర్చి వివరించెను. కొద్ది కాలం తరువాత అనారోగ్యము నుండి స్వస్థత కల్గినప్పుడు గ్లాస్కోలో నిర్వహించిన 5 కిలో మీటర్ల వాక్‌లో పాల్గొనెను. ఆ కార్యక్రమము చాలా

మనశ్శాంతిని చేకూర్చినట్లుగా, చాలా సంతోషంతో ఆ కార్యక్రమములో పాల్గొన్నట్లుగా కూడ తెల్పిరి. వాస్తవానికి చాలా రోజులు అనారోగ్యముగా ఉండెను. కేమోథెరఫి మొ॥నవి చాలా బాధను కల్గించు చికిత్సలు.

హాఫిజ్ ఫజలే రబ్బీ గారిట్లు తెల్పిరి: పవిత్ర ఖుర్‌ఆన్‌ను నేర్చుకోవాలనే ఉత్సాహం వారికి అధికంగా ఉండెను. ఎంతో మధురమైన స్వరంతో, భక్తి శ్రద్ధలతో పారాయణం చేసేవాడు. జామియాలో చేరుటకు ముందు నుండే జాతీయ స్థాయిలో నిర్వహించబడే పవిత్ర ఖుర్‌ఆన్ తరగతులకు తన తల్లి దండ్రులతో గ్లాస్కో నుండి లండన్‌కు వచ్చేవాడు. కొన్ని నివాస కారణాల వలన వారికి అనుకూలంగా వారి కేసులో తీర్పు రానందున వారు జామియాలో చేరినప్పటికి ప్రతి రెండు వారములకు ఒక్కసారి గ్లాస్కోకు వెళ్ళి రావలసి వచ్చెది. అందుకు ఇలా ప్రతి రెండు వారములకు ఒకసారి వెళ్ళిరావడం వలన మీకు చాలా ఇబ్బందులు ఎదురవుచున్నాయి కదా అని ప్రశ్నించగా, ఒక ఉన్నత లక్ష్య సాధన కొరకు చిన్న చిన్న కష్టాలు అనుభవించక తప్పదు కదా అని సమాధానం ఇచ్చిరి.

జామియాకు చెందిన మరొక ఉపధ్యాయులు వసీమ్ ఫజల్ గారిట్లు తెల్పిరి: మజ్‌హర్ హసన్ చాలా ధైర్యశాలి, మర్యాదస్తుడు, నిలకడతో కూడిన స్వభావం గల విద్యార్థి, తమ బాధ్యతను ఎంతో వినయ విధేయతతో, శ్రమతో నిర్వర్తించే విద్యార్థులలో చిరంజీవిగా పరిగణించబడే వారు. నాయకత్వ లక్షణాలు వారిలో చాలా మెరుగ్గా ఉండేవి. ఎందుకనగా మా హాస్టల్‌లో చాలా కాలం వరకు ఫ్రీ ఫెట్‌గా సేవలందించెను. ఒకానొక సందర్భంలో ఒక ముఖ్యమైన పనిని మజ్‌హర్‌కు అప్పగిస్తుండగా మరొక ఉపాధ్యాయుల వారు మజ్‌హర్ ఈ పనిని చేయగలడా అని ప్రశ్నించగా, మజ్‌హర్‌కు ఒక సారి బాధ్యతలు అప్పజెప్పిన పిదప మేము అతని నుండి తప్పించుకొని తిరుగవలసి వస్తుంది. ఎందుకనగా తనకు అప్పగించిన కర్తవ్యమును చాలా శ్రద్ధతో, ఏకాగ్రతతో, నిశ్చలత్వంతో పూర్తిచేయును. వీరు మరల ఇట్లనిరి, ఈ చిరంజీవుని కర్తవ్య నిర్వహణ ఎంత పట్టుదలతో కూడినదో తెలుసుకొనుటకు జామియా అహ్మదియ్య గత సంవత్సరము నిర్వహించిన క్రీడా కార్యక్రమాలలో తాను చేసిన విధి నిర్వాహణను పరీక్షించినచో తెలుస్తుంది. ఆ కార్యక్రమపు చివరి రోజున పాల్గొనుటకు వచ్చే అతిథుల సేవకై ఈ చిరంజీవికి ఆతిథ్య సేవలకు చెందిన బాధ్యతను అప్పగించిరి. చివరి రోజు అతిథులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కావున వారికి ఆరోజు మధ్యాహ్న మరియు రాత్రి భోజనాల ఏర్పాటు చేయడమైనది. ఈ చిరంజీవి రాత్రియంతయు మేల్కొని శ్రమించి తన బాధ్యతను నిర్వర్తించినను మరుసటి రోజు అదే ఉత్సాహంతో మరల సేవా కార్యక్రమములో పాల్గొనెను. ఆ కార్యక్రమము ముగిసిన తరువాత తన శాఖకు సంబంధించిన నివేదికను సంక్షిప్తముగా, సంపూర్ణముగా సిద్ధము చేసి కార్య నిర్వహణ అధికారికి సమర్పించెను. అది నేటికి కూడ జామియాలో భద్రపర్చబడినది. నేటికి కూడ ఆ నివేదికను అనుసరించే ప్రతి సంవత్సరము నివేదికను సిద్ధము చేయుచున్నారు.

హాఫిజ్ మన్‌సూర్ గారిట్లు తెల్పిరి: కొంత కాలం క్రితం ఈ చిరంజీవితో నేను ఫోన్‌లో సంభాషించినాను. ఆ సమయంలో నేను త్వరగా స్వస్థత పొంది ముబల్లిఘ్‌గా ధార్మిక సేవ చేయాలని ఆశిస్తున్నట్లుగా నాతో తెలిపినాడు. అంతేగాకా చికిత్స జరుగుచున్న సమయంలోనే నేను నా ప్రాంతీయ జమాఅత్‌లో ధార్మిక సేవకు శ్రీకారం చుట్టానని కూడ తెల్పినాడు. అదే విధముగా మరొక సందర్భములో గ్లాస్కో జమాఅత్ నిర్వహించే 5 కిలో మీటర్ల కాలి నడక కార్యక్రమములో కూడ పాల్గొంటానని కూడ తెల్పెను.

జమాఅత్ మురబ్బి మలిక్ అక్రమ్ గారు ఇట్లు వ్రాసిరి, మజ్‌హర్ అహ్‌సన్ గారి కుటుంబము దుబాయ్ నుండి గ్లాస్కోకు ప్రస్థానము చేసినప్పుడు నేను స్కాట్‌లాండ్‌లో జమాఅత్ మురబ్బిగా సేవలందించు చుంటిని. ఈ కుటుంబీకులు గ్లాస్కో వచ్చిన రోజే మస్జిద్‌లో ఒక కార్యక్రమము కొనసాగిచుండెను. అందులో ఆ కుటుంబీకులు కూడ పాల్గొనిరి. ఆ సమయంలో మేము చూసినది ఏమనగా మజ్‌హర్ అహసన్ గారు పలకరింపుల తరువాత నేరుగా వంట గదిలోకి వెళ్ళి, వంట చేయు సిబ్బందితో కలిసి ఎంతో శ్రమతో పనులు చేసిరి. ప్రారంభ రోజు నుండి జామియాలో చేరునంత వరకు ప్రతి రోజు మజ్జిదనకు, జమాఅత్‌కు సేవలందించిరి. చాలా తక్కువ మాట్లేడేవాడు, సున్నిత మనస్కులు, శ్రమతో పని చేసేవారు, వ్యర్థ ప్రసంగాలలో మునిగి సమయంను వృధా చేసేవారు కాదు. సమయమును సరైన పద్ధతిలో వినియోగించుకునే వారు. తన సమర్పితం ఆమోదించ బడాలని, జామియాలో ప్రవేశం పొందాలని, ధార్మిక సేవ చేయు భాగ్యము లభించాలని హృదయ పూర్వకంగా ఆశించేవారు. తనకు జామియాలో ప్రవేశం లభించిన రోజు ఇహ పరలోకముల అనుగ్రహములన్నియు లభించిన ఆనందమును పొందెను. అతనిలో ఖిలాఫత్ పట్ల చాలా గౌరవాభిమానాలు ఉండేవి.

గ్లాస్కోకు చెందిన యువజన నాయకుడు అర్షద్ ముహమ్మద్ గారిట్లు వ్రాసిరి. ఈ భవదీయుడు షార్జలో అహ్మదియ్య యువజన సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన సమయంలో మజ్‌హర్ అహసన్ షార్జలోనే ఉండేవాడు. షార్జలో ఉన్నప్పుడు యువకుల సమావేశాలలో, వేడుకలలో నిర్వహించబడే విజ్ఞాన, క్రీడా కార్యక్రమాలలో చాలా ఉత్సాహంతో పాల్గొనేవాడు. పట్టణమునకు చాలా దూర ప్రదేశములో వేడుకను నిర్వహించే వారము, కావున మేము చాలా రోజుల ముందు నుండి శ్రమదాన కార్యక్రమాలతో ఇతర పనులు చేసేవారము. ఆ సమయంలో ఈ చిరంజీవి బాలుడే అయినను ఎంతో ఉత్సాహంతో శ్రమదాన కార్యక్రమాలలో పాల్గొనేవాడు. అతడు చాలా ధైర్యశాలి. ఆ ధైర్యశీలతను వివరిస్తూ వారు ఒక సంఘటను తెల్పిరి: ఒకసారి ఇజ్తిమా వేడుకలో ఉపన్యాస పోటీలను నిర్వహించబడెను, ఆ ఉపన్యాస శీర్షికలు చాలా కఠినముగా ఉండెను.అయిన కూడ మజ్‌హర్ అహసన్ ఆ ఉపన్యాస పోటిలో పాల్గొని కష్టమైనను, తాను ముందుగా ఆ ఉపన్యాసమును సిద్ధము చేసుకోకున్నను తాను చెప్పదల్చిన విషయమును నిర్భయముగా చెప్పెను. అతను ఉపన్యసిస్తున్న సమయంలో ఇతర పిల్లలు నవ్వుచున్నను ఎవరిని పట్టించుకోలేదు. ఆ కార్యక్రమము తరువాత అతను ఇట్లనెను. ఒకవేళ నేను భయము నొందినచో ఎలాంటి ప్రయోజనము చేకూరేది కాదు. ఈ విధముగానే భయము కొద్దిగా దూరము అవుతుందని సమాధానం ఇచ్చెను. అంతేగాకా మా యువకులు ఇలాంటి పోటీలలో నిర్భయముగా పాల్గొన్నచో ఫలితముండునని కూడ తెల్పెను. ఎవరు నవ్వుచున్నారు. ఎవరు నవ్వడం లేదని అతడు పట్టించుకోలేదు. నాలో ఉన్న భయాన్ని తొలగించు కొనుటకు నాకు వచ్చిన విధముగానే ఉపన్యసించినచో చాలునని భావించెను.

గత సంవత్సరం జామియా నుండి ఉత్తీర్ణులైన మన గాంబియన్ మురబ్బి అబ్దుర్రహ్మాన్ చామ్ గారిట్లు వ్రాసిరి: జామియా సమయంలో ఆ సోదరుడితో చాలా సమయం గడిపాను. జామియా తదుపరి మేము వాట్సప్ ద్వారా సంప్రదింపులు జరుపుకొనుచుంటిమి. ఆ సోదరుడు ఆరోగ్యవంతుడైన పిదప నాకు పంపిన మెసెజ్‌లలో కొన్నింటిని మీ ముందు ప్రవేశపెట్టెదను. అందులో ఒకటి నేను అస్వస్థతకు గురైనాను. కాని అల్లాహ్ తాలా నాపై ఎనలేని ఉపకారములు చేసెను. అందువలన నేను అల్లాహ్ తాలాకు అధికంగా కృతజ్ఞతలు తెలుపవలసి యున్నది. అందువలనే నేను ఈ బాధను భరించడంను కూడ కష్టముగా భావించడం లేదు. మరొక సందేశమేమనగా నేను నా అనారోగ్యమును గూర్చి బాధ పడటం లేదు, నేను ఏవిధముగా జమాఅత్‌కు ఉన్నతమైన రీతిలో సేవ చేయగలననే నా లక్ష్యము గూర్చే నేను ఆలోచిస్తున్నాను.

మురబ్బీగా బాధ్యతలు చేపట్టుచున్న వారి మరొక మిత్రులు, సహ విద్యార్థి షేక్ సమర్ గారు ఇట్లు తెల్పిరి: ఎల్లప్పుడు చిరునవ్వు చిందించే వాడు. అందరిని సమానంగా చూసేవాడు. అందరిని తన మిత్రులు గానే భావించేవాడు. ఎవరి మనస్సును కూడ నొప్పించే విధముగా నడుచుకునేవాడు కాదు. ఏనాడు కూడ ఎవరితోను గొడవ పడలేదు. చాలా విశాల హృదయము గల వాడు. ప్రచార అవకాశమును ఏ మాత్రం చేజార్చుకునేవాడు కాదు. హాస్పటల్‌లో ఉన్నప్పుడు కూడ ఇతడు అందరికి ఇస్లాంను గూర్చి ప్రచారం

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము.

(అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

చేసేవాడు. ఈ విధముగా ఇతడు ఒక ముస్లిం అని అందరికి తెలిసిపోయినది. అతని వలన ఎవరికి కూడ ఎలాంటి కష్టము కలుగలేదు. ఎవరిని కూడ ఏనాడు తిట్టలేదు. అతని శక్తికి మించి ఇతరులకు సహాయం అందించేవాడు. ప్రతి చిన్న విషయం పట్ల తగిన శ్రద్ధ తీసుకునే వాడు. అందరితో కలిసి మెలసి ఉండేవాడు.

వీరి మరో మిత్రుడు ప్రస్థుతం మురబ్బీగా బాధ్యతలు స్వీకరించిన సాహిల్ మహమూద్ గారిట్లు వ్రాసిరి: చాలా ఉన్నతమైన వ్యక్తిత్వం గల వీరితో ఏడు సంవత్సరాలు గడపే అవకాశం నాకు లభించినది. అనేక సుగుణాలకు వారసుడు. ఆతిథ్యం,వినయ విధేయతలలో ఒక ఉదాహారణగా చెప్పుకోవచ్చును. ఎల్లప్పుడు సధాభిప్రాయమును వ్యక్తపర్చేవాడు. ప్రతి పనిలో ఒక సత్సకంల్పం గలవాడు. జామియా సమయంలో చాలా క్రమశిక్షణను చూపేవాడు. క్రమశిక్షణ అనగా సమయానికి హాస్టల్‌లో అందరికి లైట్స్ ఆర్పివేసి నిద్రకు ఉపక్రమించమని తెలుపేవాడు. అప్పుడప్పుడు కొందరు విద్యార్థులు వారిని ఆట పట్టించేవారు. వారిని ఆట పట్టించడంలో మాకు ఆనందము కల్గెదని వారి మిత్రులు కొందరు తెల్పినారు. మరల సాహిల్ గారు ఇట్లు తెల్పిరి, ఒక సారి నేను ఏదో పొరపాటు చేసినందున నన్ను హెచ్చరించాడు. ఆ తరువాత నా వద్దకు వచ్చి క్షమించమని అడుగుతూ ఏడ్వసాగెను. చాలా సున్నిత మనస్థత్వం గలవాడు. సెలవు రోజున నేను త్వరగా మేల్కొనలేక పోయిన అనారోగ్యము వలన లేదా మరే ఇతర కారణం వలనైన నేను అల్పహార సమయానికి మేల్కొనలేక పోయినచో నా మంచం వద్ద నాకు అల్పహారము తీసుక వచ్చి పెట్టేవాడు. ఏనాడైన జలుబు చేసినచో నేను అడుగక ముందే వేడి నీటిలో తేనే వేసి నాతో త్రాగించేవాడు. నాతో గల పరిచయాన్ని గూర్చి చాలా విన్నూతనంగా చెప్పేవాడు. సంక్షిప్తంగా తెల్పదల్చినచో ధైర్యశాలి, స్వచ్ఛత గలవాడు, వినయ విధేయత గలవాడు, మంచి వ్యక్తిత్వం గలవాడు, ధర్మము కోసం మనస్ఫూర్తిగా పోరాటం చేసేవాడు, దైవభక్తి గలవాడు, చాలా శ్రమ జీవి, ఇలాంటి సుగుణాలన్ని మజ్‌హర్‌కు ఉపయోగించవచ్చు. వారిలో గల మరొక ఉన్నతమైన సుగుణం ఏమిటనగా తాను ఇష్టపడే వస్తువునే తన మిత్రులకు ఇష్టపడే వాడు. తినుబంధారము సామాగ్రి ఏమి తెచ్చినను తన మిత్రులకు పంచి పెట్టేవాడు. నిరాడంభరమైన జీవితమును గడిపేవాడు. వృధా ఖర్చులు చేయుటను నేను ఏనాడు చూడలేదు. యవ్వనంలో అనేకులు వృధా ఖర్చులు చేస్తుంటారు. పరిశుభ్రతను గూర్చి చాలా శ్రద్ధ తీసుకునేవాడు. ఐదు పర్యాయముల నమాజ్‌లతో పాటు తహజ్జుద్ నమాజ్‌ను కూడ క్రమం తప్పకుండా సల్పేవాడు. వారి మరో మిత్రుడు ఇట్లు తెల్పెను, నన్ను కూడ తహజ్జుద్ కొరకు మేలుకోల్పే వాడు. అతని గదిలో ఒక ముసల్లాహ్‌కూడ ఉండేది. రాత్రి వేళలో మేల్కొని నవాఫిల్ సల్పడంను నేను అనేక మార్లు చూసాను, క్రమం తప్పకుండా వారపు నఫిలి ఉపవాసం కూడ పాటించేవాడు, చందా కూడ సమయం ప్రకారం చెల్లించేవాడు, అన్ని పనులు ఒక క్రమ బద్ధంగా చేసుకునేవాడు, తన సమయాన్ని చాలా నిశితంగా కేటాయించే వాడు, జామియాలో కాకుండా ప్రతి రోజు క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ పారాయణం చేసేవాడు, జమాఅత్ పుస్తకాలను చదువేవాడు, వాతవరణం ఎలా ఉన్నా కూడ క్రమం తప్పకుండా వ్యాయమం చేసేవాడు. మధ్యాహ్నా సమయంలో విశ్రాంతి తీసుకునే వాడు. రాత్రి పడుకునే ముందు తప్పకుండా డైరి వ్రాసేవాడు. ఇవి అతనిలోని ప్రత్యేకతలు. జుమా ప్రసంగపు విషయాలను సేకరించేవాడు, ఆ తరువాత తన మిత్రులతో చర్చించుకునే వాడు, ఖిలాపత్-ఎ-అహ్మదియ్య పట్ల, జమాఅత్ -ఎ- అహ్మదియ్య పట్ల చాలా అభిమానం గలవాడు. ఎవరైన ఖలీఫాను గూర్చి లేదా జమాఅత్ వ్యవస్థను గూర్చి ఏదేని అగౌరవ విధానంలో సంభాషించినచో ఏ మాత్రం సహించేవాడు కాదు. అన్ని ప్రోత్సాహకాలలో పాలుపంచుకునేవాడు. ఇతరులను కూడ ప్రోత్సహించేవాడు. తనకు తాను ఖలీఫా గారి సైనికుడిగా భావించుకునే వాడు, వాస్తవానికి కూడ సైనికుడే. ఖలీఫాగారి కొరకు తన ప్రాణాన్ని కూడ అంకితం చేయుదునని చాలా ఉద్వేగంతో తెల్పేవాడు. వాస్తవానికి ఇతడు చెప్పినది చేసి చూపేవాడు . క్యాన్సర్ బారిన పడినప్పుడు భయం నొందకూడదని తన మిత్రులకే ధైర్యం చెప్పేవాడు. కేవలం అల్లాహ్ సన్నిదిలో మ్రోకరిల్లమని తెలుపేవాడు. అల్లాహ్ తాలాపై విశ్వాసం, నమ్మకం చాలా పటిష్టముగా అతనికి గలవు. తన అనారోగ్యాన్ని ఒక పరీక్షగా ఎదుర్కొన్నాడు. ఎవరి ముందు కూడ తన బాధను వెల్లడించు కోలేదు.

వారి మరొక మిత్రుడు షర్జిల్ గారు ఇట్లు వ్రాసిరి, ఎన్నో గొప్ప సద్గుణాలు గల ప్రియమైన మిత్రుడిగా ఉండేవాడు, అనేక విశిష్టతలకు యజమాని, ఖిలాఫత్ స్థాయిని తగిన రీతిలో అర్ధం చేసుకున్న వారు, అల్లాహ్ తాలాపై చాలా దృఢవిశ్వాసం గలదు. జమాఅత్ కొరకు సర్వం త్యాగము చేసేవారు. ఒక ఉత్సాహభరితులు, ఎవరికి ఏనాడు ఏలాంటి హాని గాని, నష్టమును గాని తలపెట్టలేదు. ఎల్లప్పుడు చిరునవ్వును చిందిచేవాడు. ఎవరు ఎంతగా ఆట పట్టించినను కోపగించుకునే వాడు కాదు, ఉద్రేకంమును ప్రదర్శించేవాడు అంతకన్న కాదు, అనవసరమైన, వృధా మాటలు మాట్లేడేవాడు కాదు, నేటి వరకు ఎవరిని కూడ దూషించుటను లేదా నిందించుటను మేము చూడలేదు, అనుక్షణం పనిని ఎంతో ఓర్పుతో, ఉత్సాహంతో పట్టుదలతో, కృషితో బాధ్యాత యుతంగా నెరవేర్చేవారు. ఏనాడు ఏ పనిని కూడ చిన్నదిగా భావించలేదు. అలసత్వపు చాయలు వారిలో ఏనాడు కనిపించలేదు. జామియాలో ఎంతో అన్యోన్యంగా ఉండేవారు, వారిలో సంకల్ప సిద్ది చాలా దృఢముగా ఉండేను. బాధ కల్గినను ధైర్యము కోల్పోలేదు, తుది సమయం వరకు ఎంతో ధైర్యముతో వ్యాధిని ఎదురించిరి. ఏనాడు ఎవరిని ఎగతాళి చేయలేదు, ప్రజలను అట్టి చేష్టల నుండి నివారించే వారు, ఒక మురబ్బీలో ఉండవలసిన లక్షణాలన్ని వారిలో గలవు. వారి బాల్య మిత్రులు ఇట్లు తెల్పేవారు, జామియా ప్రారంభ తరగతి నుండే వారు ఒక మురబ్బీగా యుండిరి. దైవభీతికి చెందిన అతి సూక్ష్మమార్గాలను కూడ అనుసరించేవారు. చిన్న చిన్న విషయాల పట్ల శ్రద్దను కనబర్చేవారు, అంతేగాకా వారి ట్రిమ్మర్ శబ్ధం పెద్దగా ఉన్నదని మిత్రులు పడుకున్న సమయంలో ట్రిమ్మింగ్ చేసేవారు కాదు.

ఎలాంటి కల్పితము లేకుండెను. బాహ్యాంతరములు పూర్తిగా ఏకమై యుండెను. మాటలలో, ఆచరణలలో వ్యత్యాసం లేకుండెను. పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను పాటించేవారు. వారి నోట్స్ చాలా బాగా ఉంటాయి. ప్రత్యేకించి పవిత్ర ఖుర్ఆన్ అనువాదమునకు చెందిన నోట్స్ చాలా అమోఘంగా ఉంటాయి. అందుకే వారి అనువాదము కూడ చాలా శ్రేష్టముగా ఉండును.

ఆఫాక్ ముందుగా పాకిస్తాన్‌లోని జామియాలో ప్రవేశం పొందెను, కాని వారి తల్లి దండ్రులు ఇంగ్లాండ్‌కు వచ్చినందున అతను కూడ పాకిస్థాన్ నుండి వచ్చి ఇక్కడి జామియాలో ప్రవేశం పొంది మురబ్బీగా బాధ్యతలు స్వీకరించిరి. వారు ఇట్లు తెల్పిరి: ఇంగ్లాండ్ జామియాలో ప్రవేశం పొందిన తరుణంలో కొందరు నన్ను కలవడం కొరకు వచ్చేవారు, వారితో పాటు మజ్‌హర్ కూడ వచ్చిరి, కాని రెండు నిమిషాలలోనే తిరిగి వెళ్ళిరి, కొద్ది సమయం తరువాత మరల నా వద్దకు వచ్చినప్పుడు వారి చేతిలో పక్క దుప్పటి, చాదర్, దిండు మొ॥ నవి తీసుకవచ్చి నీ వద్ద ఈ వస్తువులు లేవని నేను గ్రహించి నీ కోసం వీటిని తీసుకవచ్చాను, వీటి అవసరం మీకు తప్పక ఉంటుందని సమాధానం ఇచ్చిరి. ఆఫాక్ మరల ఇట్లు తెల్పిరి, మజ్‌హర్ గారిని పరామర్శించుటకు మా తరగతి వారు స్కాట్‌లాండ్ వెళ్ళినప్పుడు వారు చాలా ఆనందమును వ్యక్త పర్చిరి. వారి గృహమునకు వెళ్ళినప్పుడు మా కోసం చాలా పెద్ద ఎత్తున విందును ఏర్పాటు చేసి తప్పకుండా విందు ఆరగించి వెళ్ళవలెనని ఒత్తిడి చేసెను.

మొత్తానికి చాల ఉన్నత స్వభావం గల వ్యక్తులు, జీవిత అంకిత భావంను అర్ధం చేసుకున్నవారు, వారికి అల్లాహ్ తాలా ఎక్కువ కాలం అవకాశం కల్పించకుండా కేవలం 26 సంవత్సరాల వయస్సులోనే తన వద్దకు తీసుకొనివెళ్ళెను. అయిన కూడ తన మిత్రులను చక్కదిద్దుకునే అవకాశం లభించినప్పుడు వారిని తప్పక క్రమ శిక్షణలో పెట్టెను, ప్రచారం కొనసాగించు అవకాశం లభించినప్పుడు ప్రచారం చేసేవాడు, చాలా ధైర్యవంతముగా ప్రచారం చేసేవాడు, చివరి సమయంలో కూడ ఏదో ఒకటి వ్రాసి తన బెడ్ ముందు తన వద్దకు వచ్చె డాక్టర్స్ మరియు నర్స్‌లు చదువుకొనుటకు దానిని అతికించుకొనెను, అనారోగ్య సమయంలో ఇంట్లో ఉన్నప్పుడు, హాస్పటల్స్‌లో ఉన్నప్పుడు నేను ఫోన్ చేసి పలుకరించినప్పుడు చాలా ఆత్మస్థైర్యంతో సమాధానం ఇచ్చేవాడు. ఒకసారి నేను ఫోన్ చేసినప్పుడు వారి తల్లి గారు మందుల వలన వారి నాలుకపై కురుపులు వచ్చాయని, మాట్లాడుటకు కష్టముగా ఉన్నదని తెలిపినది. అయిన కూడ నాతో మాట్లాడునప్పుడు చాలా స్పష్టముగా మాట్లాడెను. నీవు విశ్రాంతి తీసుకొమ్మని నేను అతనికి సూచినప్పుడు నా నాలుకపై గల కురుపులు నాకు ఎలాంటి ఇబ్బందికి గురి చేయడం లేదని చాలా స్వచ్ఛతతో, వినయంతో తెలుపెను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ తరువాత ఆ కురుపులు కూడ తగ్గుముఖం పట్టినవి. చాలా వినయ విధేయతలు గల , తన జీవిత లక్ష్యమును గుర్తించిన చాలా ప్రియమైన అహ్మదీ యువకుడు అతడు. అల్లాహ్ తాలా తన కరుణను ఎల్లప్పుడు అతనిపై కురిపించును గాకా!, అతని స్థాయిని పెంచు గాకా!, మేము ఎల్లప్పుడు అతనిని అల్లాహ్ తాలా అభీష్టముపై రాజీ పడువారిగా చూచితిమి. అల్లాహ్ తాలా తన ప్రియమైన వారి ఆస్థానములో వారికి కూడ స్థానమును కల్పించు గాకా!, ఇంత నిశితంగా తమ జీవిత లక్ష్యమును గుర్తించే వేలాది సమర్పితులను అందించుగాకా!. వీరి తల్లిదండ్రులకు, సోదర సోదరీమణులకు సహనము, ఓర్పును సమకూర్చును గాకా!. (ఆమీన్).

ఖుత్బా సానియా మధ్యలో హుజూర్ గారు ఇట్లు తెల్పిరి: జుమా నమాజ్ తరువాత నేను ప్రత్యక్ష పార్థివ నమాజ్‌ను చదువించెదను, అందుకై నేను క్రిందికి వెళ్ళెదెను, మీరు ఇక్కడే వరసలను సవరించుకొనుము.

☸☸☸☸☸

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 03 NOV 2016 Issue No.35

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

# ప్రపంచ శాంతి – ఇస్లాం

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపన్యాసములను అనుసరించి**

నేటి ఈ ఆధునిక కాలములో సమాజ, ధార్మిక, సైన్స్, టెక్నాలజీ, ప్రయాణము, నివాసము మొ॥ ప్రతి రంగములో మానవునికి అందుబాటులో నున్న వసతులు ఇంతకు ముందెన్నడు లేకెండెను. ఈ యంత్ర యుగములో మానవుడు కూడ యంత్రములోని ఒక భాగమైపోయినాడు. ఇన్ని వసతులున్నను మానవుడు శాంతి, సంధి, సుఖమును పొందలేక పోయెను. మానవత్వ నినాదమును అందరు నినందించినా ఈ కోరిక వెనుక స్వలాభము, స్వార్థపు నీడ సదా అధికంగానే ప్రభావితమైయుండును. (ఉర్దు మహా కవి) ఘాలిబ్ ఎంత సత్యము పలికెను.

بسکہ مشکل ہے ہر اک کام کا آساں ہونا
آدمی کو بھی میسّر نہیں انساں ہونا

అనగా ప్రతి కార్యము సులభమగుట కష్టమైనట్లే మానవుడు దానవుడగుట కూడ కష్టమే.

ఇటువంటి కలత, వ్యాకులత కాలములో ఇతర జాతుల విషయమెందుకు, స్వయాన ముస్లిం దేశములు పరస్పరం రక్తపాతమునకు పాల్పడుచున్నాయి. అహ్మదియ్యా సంస్థ 5వ ఖలీఫా మన ప్రియతమ నాయకుడు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గత పది సం॥ల నుండి శాంతి స్థాపనకు ప్రపంచములోని ప్రతి దేశము, దాని అధిపతికి సూచనిలిచ్చుచున్నారు. వారి ఈ ప్రయత్నములు తుదకు సఫలమగునని మా నమ్మకము. ఎందుకన్నగా వారీ ఖిలాఫత్ కాలము ఎంతో విప్లవాత్మకమైనది. اِنِّیْ مَعَكَ یَامَسْرُوْرُ అనగా ఓ సంతోషహరుడా! నేను నీ వెంట యున్నాను. అను దేవుని శుభవార్త వారికి అందగా యున్నది. వారిట్లనిరి.

> "నేడు ప్రపంచములో శాంతి స్థాపన ఒక పెద్ద సమస్యగా మారినది. ప్రతి వైపు భయము, అశాంతి కలదు. మానవ జాతి వినాశనానికి గల ఆయుధములు సాధారణమైపోయినవి. ఒక వ్యక్తి మరో వ్యక్తికి శత్రువుదైపోయెను. ధనిక జాతులు బలహీన జాతులపై దౌర్జన్యమునకు దిగుచున్నవి. ఉగ్రవాదమును అంతమొందించు పేరున ఉగ్రవాదమునకు పాల్పడుచున్నారు. మీడియా కూడ భయ, కంపిత వాతావరణము సృష్టించుటలో తక్కేవేమి చేయలేదు. ఈ పరిస్థితుల నుండి బయట పడుటకు ఒక్కటే మార్గము గలదు. ముస్లిములు తమ కార్యముల ద్వారా ఇస్లాంను అపనిందకు గురి చేయుటను మానుకోవలెను. ఇస్లాం నిజమైన బోధనను వారు ఆచరించవలెను, పరస్పరము ఏకము కావలెను. ఇస్లాం పతాక నీడన చేరుటలో ఇతర జాతులకు కూడ మేలు కలదు. ఎందుకనగా ప్రపంచ శాంతి ఇస్లాంతోనే ముడిపడియున్నది. ..... వాస్తవానికి శాంతికిమరో పేరు ఇస్లాం. అది శాంతి, ఆప్యాయత, మతసామరస్యమును బోధించును. మత స్థాపికులను, ఆరాధనాలయాలను గౌరవించవలెను, ఇతరుల ధార్మిక భావాలను గౌరవించవలెనని అది మనకు నేర్పును. అది నీతి, నిజాయితి, పరస్పరము సంధి, ప్రేమానురాగ వాతావరణమును నెలకొల్పుటకు, ఒకరు మరొకరి హక్కులను రక్షించుటను బోధించును. అది ప్రతి మోసము, అశాంతి, కోపము, ద్వేషమును రద్దు చేయును. ఉగ్రవాదము, భయముతో కూడిన ఎటువంటి వాతావరణమును సృష్టించకూడదని సూచించును."
> (వార పత్రిక బదర్ ఖాదియాన్ –ప్రత్యేక సందేశము డిశంబర్ 2013)

గౌ॥ శ్రోతలారా! రక రకాల వ్యక్తుల కొరకు ఒక నిర్ణీత పద్ధతిలో శాంతి లభించనంత వరకు శాంతిని కోరుకున్నను ప్రజలకు స్వచ్ఛమైన శాంతి అందుబాటులోకి రాదు. ఎందుకనగా ప్రపంచ మానవులలో వేలాది భేదములు గలవు. వారి లాభములు వేరు, భావములు వేరు, కోరికలు వేరు, అవసరాలు విభిన్నముగా నున్నవి. మొత్తం ప్రపంచము దేవుడు స్థాపించిన, అతని ఇష్టమైన ధర్మము శాంతిని ప్రసాదించు "ఇస్లాం" ను ఆచరించినప్పుడు ఈ వైరుధ్య విషయములున్నను శాంతి ఏర్పడును. అంతర్జాతీయ స్థాయిలో శాంతి, సంధి, పరస్పరం ప్రేమానురాగము, మానవ జాతి విలువల స్థాపన, మానవుల హక్కుల గౌరవమునకు ఇస్లాం బోధన అన్ని విధాలా సంపూర్ణమైనది, లాభదాయకమైనది, సాటిలేనిది, శాంతికి నమ్మకముగా గలదు. దేవుని పట్ల ఇస్లాం సూచించిన భావన 'అస్సలాం' అనగా శాంతినిచ్చునది. అతని పేరు శాంతి. శాంతిని అలవర్చుకోనిదే ఎవడు దేవుని దృష్టిలో ప్రియుడు కాలేడు. అందుకే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "తన హస్తము, నాలుకతో ఇతర ముస్లి (శాంతిని ఆశించు పౌరుడు) సురక్షితముగా లేనిదే అతడు ముస్లిం కాజాలడు". (బుఖారి - కితాబుల్ ఈమాన్) మరల ఇట్లనిరి. "ఎవనితో ఇతర మానవులందరు శాంతియుతంగా యుందురో అతడే విశ్వాసి".

**(ముస్నద్ అహ్మద్ సంపుటి 2 పుట 215 ముద్రణ బేరూత్)**

ఒక మతమునకు కేంద్ర బిందువు దైవ ఉనికి అని ఆలోచించవలెనని మానవులందరికి, సర్వ ధర్మ అనుచరులకు ఇస్లాం పిలుపునిచ్చెను. ఒకడు అతన్ని పరమేశ్వరుడు, ప్రభువు అనగా మరొకడు దేవుడు, GOD అనును. మరొకడు వాహెగురు అని పిలుచును. నామములు వేరైనంత మాత్రాన దైవ ఉనికి వేరు వేరు కాదు. మంచి నామములన్ని అతనివే. కనుక ఏ పేరుతోనైనా పిలువవచ్చును. అందరి పాలకుడు ఒక్కడే. అల్లాహ్ సకల లోకాల సంరక్షకుడు, ప్రపంచమంతటిని సంరక్షించునని ఇస్లాం తెలిపెను. అతడు ముస్లిములకే కాదు సర్వ జాతులకు పోషకుడు. దేవుని లక్షణములు, మానవులతో అతని వ్యవహారమును గమనించినచో దేవుడు హిందువులను పోషించినట్లే క్రైస్తవులను, ముస్లిములను, ఇతర జాతులన్నిటిని పోషించుచున్నాడని స్పష్టమగును. ప్రకృతి చట్టము అందరికి ఒకేలా యున్నది. అతని వ్యవహారములో ఎలాంటి భేదము లేదు. తనను దూషించువాడిని కూడ దేవుడు పోషించును. అతని ఉనికిని నిరాకరించే వాడికి కూడ అతడు శుభములు అందించును. తనను నమ్మే వారితో నమ్మని వారితో దేవుడు ఒకేలా వ్యవహరించినట్లే మనము కూడ అమలు వ్యవహిరంచవలెను. ఏ మతమునకు సంబంధించినను ప్రతి మానవున్ని మానవునిగా, దైవ సృష్టిగా భావించుచు అతనితో ఆప్యాయత, సానుభూతితో వ్యవహరించవలెను. హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

الخلق عیال اللہ فاحب الخلق الی اللہ من احسن الی عیالہ

(బైఖహీ ఫీ షుబిల్ ఈమాన్)

(రాబోవు సంచికలో)




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz